కవర్ స్టోరీ



భీష్ముడు, విదురుడు, చాణక్యుడు.
ఒకరు.. మహాయోధుడు.
ఒకరు.. నీతి కోవిదుడు.
ఒకరు.. పదునైన వ్యూహకర్త.
ముగ్గురూ పాలన సూత్రాలు తెలిసినవారు.
సకల శాస్త్రాలను ఆపోశన పట్టినవారు.
అనేక యుద్ధాలలో ఆరితేరినవారు.
అపార అనుభవ సంపన్నులు. రాజ్య క్షేమాన్ని,
ప్రజా సంక్షేమాన్నీ ఆకాంక్షించే సహృదయులు.
ధర్మ పక్షపాతులు. అసలైన నాయకత్వ లక్షణాన్ని
నిర్వచించగల సమర్థులు. పాలకుడి గుణగణాలను
విడమరిచి చెప్పగల వివేకులు.
క్షీరనీరన్యాయం తెలిసిన విచక్షణా సంపన్నులు.
భీష్మ పితామహుడి జీవితమే ఓ నాయకత్వ గ్రంథం.
కురువంశాన్ని నిలబెట్టినా, ధర్మాన్ని స్థాపించినా
ఆయనకే చెల్లింది. అంపశయ్యపై నుంచి
తాతయ్య సాగించిన నీతిబోధ.. ఓ జ్ఞానసుధ.
జన్మతః దాసి సంతానమే అయినా..
నీతికోవిదుడిగా వాసికెక్కాడు విదురుడు.
ఇక, చాణక్యుడు.. నడిచే యుద్ధతంత్రం.
మాట్లాడే మరఫిరంగి. నందవంశ నిర్మూలన
నుంచి మౌర్య సామ్రాజ్య స్థాపన వరకు..
అలుపెరుగని పోరాటం ఆయన సొంతం.
ఈ ముగ్గురి సిద్ధాంతాలు, వ్యూహాలు,
సూత్రాలు, బోధనలను నేటి పరిస్థితులకు కూడా
అన్వయించుకోవచ్చు.
సమర్థులైన నాయకుల ఎంపికలో,
అర్హులైన అభ్యర్థుల వడపోతలో,
మ్యానిఫెస్టోల బేరీజులో..
ముగ్గురూ పథ నిర్దేశకులే.
ఓటేసే ముందు ఆ త్రిమూర్తులను
తలుచుకోవాలి. వాళ్లే మన మధ్య ఉంటే..
ఎవరిని గెలిపించేవారన్నదీ
విశ్లేషించుకోవాలి.

# ముగ్గురి ఓటూ..
# ఉద్యమనేతకే!